www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 12 ఫిబ్రవరి 2025

పిహెచ్‌సిలను పరిశీలించిన డిఎంహెచ్‌ఒ

పెరవలి : మండలంంలో పిహెచ్‌సిలను జిల్లా ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మంగళవారం సందర్శించారు కానూరు, పెరవలి పిహెచ్‌సిల పరిధిలో పౌల్ట్రీ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ ప్రబలు తున్న కారణంగా సిబ్బందిని అప్రమత్తం చేశారు. మంగళవారం నుంచి వారం రోజులపాటు గ్రామ సచివాలయం పరిధిలో ఇంటింటా సర్వే నిర్వహించి వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించాలన్నారు. పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పరిస్థితి పర్యవేక్షించారు. రాబోయే ఐదారు రోజుల్లో గ్రామాల్లో ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి వివిధ శాఖల అధికారులు సహకారంతో పరిస్థితిని అదుపులో ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్‌సిడిసి సర్వేలో నివాస గృహ సందర్శనాలు చేసి క్యాన్సర్, బిపి షుగర్ వ్యాధి, రక్త హీనత బిఎంఎస్ సంబంధించిన లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. వారిని హయ్యర్ హాస్పిటల్స్‌కు రిఫర్ చేయాలన్నారు.

పట్టభద్రులు ఎటువైపు?

- ముగిసిన నామినేషన్ల పర్వం
- తీర్పు కోసం పెరుగుతున్న ఆసక్తి
- నిజాయతీ, నిబద్ధతతకే మళ్లీ అవకాశమంటున్న విశ్లేషకులు



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

సాధారణ ఎన్నికలు ముగిసిన ఆరు నెలల తర్వాత వెంటనే మండలి పోరుకు నగారా మోగింది. హోరాహోరీగా జరిగిన ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి గోపిమూర్తి ఘన విజయాన్ని అందుకున్నారు. కార్పొరేట్ అభ్యర్థులకు చోటు ఇవ్వబోమని గురువులు మరోమారు నిరూపించారు. ఆ వెంటనే పట్టబద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు తెరమీదకు వచ్చాయి. ఈనెల 27న పోలింగ్, వచ్చేనెల 3న ఓట్లు లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో అందరి దృష్టి ఈ ఎన్నికల వైపు మళ్లింది. ఈ తరుణంలో పలువురు ఆశావహులు పోటీకి సై అంటున్నారు. ఈనెల 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలైంది. ఈనెల 10 వరకూ నామినేషన్లను స్వీకరించగా 59 మంది అభ్యర్థులు 72 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఇందులో కొంతమంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఈనెల 13వరకు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అవకాశం ఇచ్చారు.

విద్యా వంతుల తీర్పు కోసం

ఉభయగోదావరి జిల్లాల్లో విద్యావంతులు తీర్పుకోసం ఆసక్తి పెరుగుతుంది. పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారనే దానిపై ఎవరి అంచనాల్లో వారున్నారు. గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో మొన్నటి ఉపాధ్యాయ నియోజకవర్గ ఫలితాలే పునరావృతం అవుతాయని పలువురు అంచనాలు వేస్తున్నారు. కార్పొరేట్ తాయిలాలు, ప్రలోభాలను తిప్పికొట్టి నిజాయతీ, నిబద్ధతతో సాగే వారినే ఆదరిస్తారని అంతా బావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కూటమి తరపున టిడిపి నేత పేరాబత్తుల రాజశేఖరం బరిలో నిలిచారు. ఆయనతోపాటు మాజీ ఎంపీ హర్షకుమార్ తనయుడు సుందర్ కూడా ప్రధానంగా పోటీలో ఉండడంతో పట్టబద్రుల ఎన్నికలు ఆశక్తిగా మారాయి. ఈ నేపథ్యంలో గ్రాడ్యుయేట్స్ ఎటువైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తికరంగా మారింది.

పిడిఎఫ్ దే హవా...

గోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజక వర్గాలకు కొన్ని ప్రత్యేకతలున్నాయి. పిడిఎఫ్ అభ్యర్థులే ఈ నియోజకవర్గాల్లో విజయం సాధించారు. ముఖ్యంగా కార్పొరేట్ విద్యాసంస్థల ప్రతినిధులు పలుమార్లు ప్రయత్నించినప్పటికి ప్రజా సంఘాల అభ్యర్థులకే అంతకంతకూ ఆదరణ లభిస్తోంది. కార్పొరేట్ సంస్థల ప్రతినిధుల మధ్య ఓట్లు చీలిన ప్రతి సందర్భంలోనూ పిడిఎఫ్ గెలుస్తూ వస్తుంది. శాసన మండలి పునరుద్ధరణ తర్వాత తొలిసారిగా 2007లో జరిగిన ఎన్నికల్లో పిడిఎఫ్ తరఫున బరిలోకి దిగిన కచ్చా జార్జివిక్టర్ అనూహ్య విజయం సాధించారు. పట్టభద్రుల స్థానంలో నిలిచిన ఆయన విజయం ఓటర్ల విజ్ఞతకు నిదర్శనంగా అందరూ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజా సమస్యల్ని, పట్టభద్రుల సమస్యలను శాసనమండలి వేదికగా వినిపించేందుకు ఆయన ప్రయత్నం చేశారు. ఆ తర్వాత 2013లో జరిగిన ఎన్నికల్లో కార్పొరేట్ విద్యాసంస్థల అధినేతగా ఉన్న కె.రవికిరణ్ వర్మ గెలుపొందారు. అయితే పట్టభద్రుల సమస్యల విషయంలో చొరవ చూపలేకపోయారనే అభిప్రాయం ఆయనపై సర్వత్రా ఏర్పడింది. ఆ తర్వాత 2019లో పట్టభద్రుల స్థానం నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ప్రతినిధి అయిన ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవి) బరిలోకి దిగి భారీ విజయాన్ని సాధించారు. ఆయన మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపొందారు. ప్రత్యర్థులు నాటి ఎన్నికల్లో కోట్లు కుమ్మరించినా పట్టబద్రులు విజ్ఞతతో ఐవికి పట్టం కట్టారు. ఈ తరుణంలో ప్రస్తుత ఎన్నికల్లో కూడా పలువురు బడా బాబులు రంగంలోకి దిగుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో పట్టభద్రులు మరోసారి ఎవరికి పట్టం కడతారనే చర్చ జోరుగా సాగుతోంది. ఈసారి కూడా పిడిఎఫ్‌దే విజయం అంటూ కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కూటమిపై అసంతప్తి

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కూటమి నేతలు చెప్పుకొచ్చారు. తీరా అధికారంలోకొచ్చిన తర్వాత ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని నిరుద్యోగులు తీవ్ర స్థాయిలో ఆగ్రహంతో ఉన్నారు. డిఎస్‌సి పోస్టులు కూడా భర్తీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం నిరుద్యోగ భృతిపై నోరు మెదపడం లేదంటూ ఆగ్రహం చెందుతున్నారు. ఎనిమిది నెలలైనా ఉద్యోగులకు కనీసం ఒక్క డిఎ కూడా ఇవ్వలేదు. పిఆర్‌సి కమిషన్ రద్దు చేసినప్పటికీ ఇప్పటివరకు కొత్త పిఆర్‌సి కమిషన్ వేయలేదని ఉద్యోగుల్లో సైతం అసంతృప్తి ఉంది. ఐఆర్ ఊసే లేకుండా పోయిందని కూటమి ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఆర్థిక బకాయిలు అతీ గతీ లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యమ నేత, పిడిఎఫ్ అభ్యర్థి డివి.రాఘవులను గెలిపించుకోవాలని ఉద్యోగ, ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాలు, కార్మిక, కర్షక సంఘాల నాయకులు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

కానూరులో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని కానూరు అగ్రహారంలో బర్డ్‌ఫ్లూ వెలుగుచూసిన పౌల్ట్రీని కలెక్టర్ పి.ప్రశాంతి, డిఎంహెచ్‌ఒ ఎం.వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ టి.శ్రీనివాసరావులతో కలిసి మంగళవారం పరిశీలించారు. గ్రామానికి విచ్చేసిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ రెడ్ జోన్ పరిధిలో ఉన్న కోళ్ల ఫారాల్లో మిగిలిన కోళ్లను బరియల్ చేసింది. మండల పరిధిలో అన్ని గ్రామాల్లో శానిటేషన్ చేస్తున్నారు. గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బర్డ్ ఫ్లూపై లేనిపోని అపోహలు పడనవసరం లేదన్నారు. రోగ లక్షణ కేసులను గుర్తించడానికి 64 వైద్య బృందాలతో ఇంటింటా సర్వే నిర్వహిస్తు న్నామని, 34 గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. బర్డ్‌ఫ్లూ నియంత్రణకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. చికెన్ షాపుల్లో పనిచేసే కార్మికులకు స్వాబ్ పరీక్షలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. వైరస్ ఇతర యానిమల్స్‌కి సోకకుండా ముందస్తుగా వ్యాక్సినేషన్ వేస్తున్నామని తెలిపారు. కానూరు అగ్రహారంలో వైరస్ నిర్ధారణ అయిన వెంటనే జిల్లా వ్యాప్తంగా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. గ్రామంలో మూడు పౌల్ట్రీ ఫార్మ్లు ఉన్నాయని, ఇక్కడ చనిపోయిన కోళ్లను పెస్టిసైడ్స్‌తో క్రిమిసంహారం చేశామన్నారు. ఒక కిలోమీటర్ పరిధిలో రెడ్ జోన్‌గా ప్రకటించా మన్నారు. ఇక్కడ పౌల్ట్రీ నుంచి బర్డ్స్, ఎగ్స్ బయటికి వెళ్లకుండా చేశామన్నారు. ఈ ప్రాంతం నుంచి పది కిలోమీటర్ల పరిధిలో సర్వేలెన్స్ జోన్ గా ప్రకటించామన్నారు. ఆమె వెంట జిల్లా పంచాయతీ అధికారి శాంతామణి, వెటర్నిటీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి.రుషిప్రసాద్, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ కొవ్వూరు డిప్యూటీ డిఎంహెచ్‌ఒ ధర్మరాజు, డాక్టర్ రాజన్, డాక్టర్ అభిషేక్ తహశీల్దార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

చికెన్, కోడిగుడ్ల అమ్మకాలు నిలిపివేత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, తాళ్లపూడి, దేవరపల్లి

బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ఉండ్రాజవరం, తాళ్లపూడి, దేవరపల్లి మండలాల్లో చికెన్ అమ్మకాలను నిలిపేశారు. ఈ మేరకు పలు గ్రామాల్లో టాంటాం వేయించారు. చికెన్ అమ్మకాలు పూర్తిగా నిలిపేయాలని హెచ్చరికలు జారీ చేశారు. దమ్మెన్ను, మోర్త, వెలగదుర్రు, తాడిపర్రు, ఉండ్రాజవరం, చివటం, పాలంగి గ్రామాల్లో బర్డ్ ఫ్లూ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఉండ్రాజవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్ఎస్ఎస్‌వి.ప్రసాద్, డాక్టర్ ఆర్.ఉషారాణి పర్యవేక్షణలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు సర్వేలో పాల్గొన్నారు. తాళ్లపూడిలో చికెన్ అమ్మకాలను నిషేదిస్తున్నట్టు ఎంపిడిఒ రమణ తెలిపారు.ఈ మేరకు గ్రామాల్లో పర్యటించి తనిఖీలు నిర్వహించారు. చికెన్ వంటకాలకు దూరంగా ఉండాలని హోటళ్ల యజమానులను ఆదేశించారు. చికెన్ షాపుల వద్దకు చేరుకున్న కోళ్ల వ్యాన్‌లను పంచాయతీ సెక్రటరీ రవికిషోర్ అడ్డుకుని వెనక్కి పంపేశారు. కలెక్టర్ ఆదేశాలను అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఉద్యోగులకు కావాల్సిన సమాచారంతో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు అవసరమైన సమాచారాన్ని అందించడానికి ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్స్ అసోసియేషన్(అపెస్సా) డైరీలో అందించడం అభినందనీయమని ఇన్‌ఛార్జి తహశీల్దార్ భారతి అన్నారు. ఈ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన డైరీని తాళ్లపూడి తహశీల్దార్ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ గణాంక మరియు ఉప గణాంక అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి జడల వెంకటేశ్వరరావు మాట్లాడారు. సహాయ గణాంక అధికారుల సమస్యల నిర్మూలనకు సంఘం అన్ని సమయాల్లోనూ కృషి చేస్తుందన్నారు. ఈ డైరీలో రాష్ట్ర, జిల్లా, గ్రామస్థాయి సమాచారంతోపాటు నిరుద్యోగ యువతీ యువకులకు అవసరమైన సమాచారాన్ని పొందుపర్చామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు సంజీవరావు, ఇబ్రహీం, సంతోష్ గ్రామ సర్వేయర్లు ప్రియాప్రసాద్, ఇందు గ్రామ రెవెన్యూ సహాయకులు నాగరాజు, అటెండర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటా చెత్త సేకరణకు క్లాప్ పథకంలో పనిచేస్తున్న 82 మంది డ్రైవర్లకు మూడు నెలల జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని క్వారీ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బి.పవన్ మాట్లాడుతూ తక్కువ జీతాలతో పనిచేసే డ్రైవర్స్‌కు 3నెలల జీతాలు బకాయిలు పెడితే ఎలా బతకాలని ప్రశ్నించారు. పిల్లల స్కూలు ఫీజులు, ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరాన్ని స్వచ్ఛతగా నిలిపేందుకు ముందుండి పని చేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించే బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తీసుకోవాలన్నారు. మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న డ్రైవర్స్‌కు పూర్తి స్థాయిలో జీతాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. బకాయిలు చెల్లింపుపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. సంవత్సరంగా పెండింగ్ ఉన్న పిఎఫ్ వాటా వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలన్నారు. కార్మికులందరికీ ఇఎస్‌ఐను సకాలంలో చెల్లించాలని కోరారు. డ్రైవర్స్‌కు వీక్లీ ఆఫ్, పండుగ, జాతీయ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో జిఒ 32 ప్రకారం నెలకు రు.24,500 జీతం చెల్లించాల్సి ఉండగా, స్వయంభూ కంపెనీ ఒప్పందం ప్రకారం కూడా వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు నవీన్, డివివి.రమణ, జి.అప్పారావు, రాంబాబు, మహేష్, ప్రసాద్, సాయి, హరి, టి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న క్లాప్ డ్రైవర్లు

ధర్నా చేస్తున్న పెన్షనర్లు

రూ.9 వేలు పింఛను ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నెలకు రూ.9వేలు పింఛను ఇవ్వాలని ఇపిఎఫ్-95 పెన్షనర్లు నగరంలోని ఇపిఎఫ్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఢిల్లీలో జరిగే ధర్నాకు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు తెలిపారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి, జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమరాజు, కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు మాట్లాడారు. ఎస్ఎస్.మూర్తి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్‌ల కోసం పనిచేస్తుందన్నారు. పేదల కోసం, కార్మికుల కోసం పెన్షనర్ల కోసం పనిచేయడం లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఇపిఎఫ్ -95 పెన్షనర్స్ కోసం చేసిందేమీ లేదన్నారు. హయర్ పెన్షన్ స్కీమ్‌ను పెన్షనర్స్ అందరికీ అమలు చేయాలన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు రైల్వే ప్రయాణంలో రాయితీ కల్పించాలని, ఇపిఎఫ్ -95 పెన్షనర్స్‌కు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగే ధర్నాకు జిల్లా నుంచి 16 మంది హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్‌పిఎ జిల్లా కోశాధికారి టిఎస్.ప్రభాకర్, సభ్యులు బి.రామసత్యం, పి.గంగ, ఆర్.రాంబాబు, ఎం.గంగాధర్, వై.శ్రీనివాస్ హాజరయ్యారు.

మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి

రాజమండ్రి డివిజన్ ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రస్తుత సమాజంలో మహిళలు అభివద్ధి చెందడానికి ప్రభుత్వంతో పాటు స్వర్ణాంధ్ర లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమని వాటిని అందుకొని మహిళలు ఉన్నత శిఖరాలకు చేరాలని జీవిత బీమా సంస్థ రాజమండ్రి డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి అన్నారు. మంగళవారం స్వర్ణాంధ్ర స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన 76వ బ్యాచ్ కుట్టు శిక్షణ ముగింపు సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరంతర కృషి, పట్టుదల, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నవారే అభివృద్ధి బాటలో పయనిస్తారన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ మహిళల కోసం టైలరింగ్, డ్రెస్ మేకింగ్, మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు రాంబాబు సేవలను కొనియాడారు..స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ 27 ఏళ్లుగా 18 వేల మందికి పైగా మహిళలకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చామన్నారు. స్వర్ణాంధ్రకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టైలరింగ్, మగ్గం వర్క్సుల్లో ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందించారు. 50 మందికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందించారు. 77వ బ్యాచ్ తరగతులను లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంధ్యారాణిని స్వర్ణాంధ్ర పక్షాన దుస్సాలువుతో సత్కరించి జ్ఞాపికను అందించారు. నూతన దుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్ దివ్య, సిబ్బంది, ధనలక్ష్మి, మీరా కుమారి, ప్రసాద్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న సంధ్యారాణి, రాంబాబు

విద్యార్థులను అభినందిస్తున్న తిరుమల అధినేత తిరుమలరావు

జెఇఇ మెయిన్స్‌లో తిరుమల జయకేతనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరిలో నిర్వహించిన జెఇఇ మెయిన్స్ సెషన్-1 ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమి విద్యార్థి కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ జనరల్ (ఇడబ్ల్యూఎస్) కోటాలో ఆలిండియా టాపర్‌గా నిలిచాడని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఇప్పటివరకూ అందిన ఫలితాల్లో నలుగురు విద్యార్థులు కోడూరి యశ్వంత్ రాజా, కోటిపల్లి యశ్వంత్ సాత్విక్, పాబోలు శరత్‌సంతోష్, దువ్వ ఆశిష్ సాయి శ్రీకర్ 99.99 పర్సంటైల్ సాధించారని, నవులూరి ఆశ్రిత్ సాయి, కంచుమర్తి ప్రణీత్, ఎన్.ఉదయ్ పవన్ 99.98 పర్సంటైల్ సాధించారని ఆయన తెలిపారు. సుమారు 1000 పైన విద్యార్థులు తమ పర్సంటైల్ స్కోర్లతో ఎన్ఐటి లేదా ఐఐటిల్లో సీట్లు సాధించే అవకాశం ఉందన్నారు. అత్యుత్తమ స్కోర్ సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

వైద్య ఖర్చులకు జనసైనికుల సాయం

ప్రజాశక్తి - నల్లజర్ల

అనంతపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న కంచెర్ల వెంకన్నకు వైద్య ఖర్చుల నిమిత్తం జనసైనికులు సమకూర్చిన రూ.15వేల సాయాన్ని జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగ్గర్ల సువర్ణరాజు చేతుల మీదుగా మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో సూరినేడి కిషోర్,ఆలపాటి అఖిల్,తలారి సౌజన్య, రౌతు సాయి, నడికుర్తి నాగేశ్వరరావు, ఎడల చక్రవర్తి,గోకర కొండ శ్రీనివాస్,ఉన్నమట్ల సత్య, పూరెళ్ల సత్యనారాయణ, రాచమల్ల నాగరాజు, ఉన్నమట్ల ఇస్సాకు, గుండాబత్తుల వరుణ్ కుమార్,కొత్తపల్లి హరిబాబు, అయినపర్తి జాను, జనసేన నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సమన్వయాన్ని మెరుగుపర్చుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

బ్యాంకర్లతో సమన్వయ లోపం కారణంగా ప్రగతి లక్ష్యాలను సక్రమంగా చేరుకోలేకపోతున్నామని, నోడల్ అధికారులను నియమించి సమన్వయం పెంచుకునేలా చూడాలని కలెక్టర్ పి.ప్రశాంతి బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంక్ రీజినల్ హెడ్స్‌తో సిసి ఆర్‌సి కార్డులు, కౌలు రైతులకు రుణాలు, క్రాప్ ఇన్సూరెన్స్, పశుసంవర్ధక శాఖకి చెందిన పికెసిసి రుణాలు, పిఎం విశ్వకర్మ, సూర్యఘర్, మహిళా పారిశ్రామిక వేత్తలకు రుణాలు మంజూరు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి బ్యాంకర్లు వారి బ్యాంకు తరపున ఒక నోడల్ అధికారిని నియమించి, ఆ సమాచారాన్ని అందించాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన యూనిట్స్ గ్రౌండింగ్, రుణాలు మంజూరు చేయడంలో సమన్వయం కొరవడడం వల్ల అనుకున్న స్థాయిలో ప్రగతి సాధించలేక పోతున్నామని తెలిపారు. జిల్లాకి సంబంధించి రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకి చెందిన దష్ట్యా పరిపాలన పరంగా సాంకేతిక సమస్య తలెత్తడం వల్ల లక్ష్యం నెరవేరడం లేదన్నారు. బ్యాంకర్ల నుంచి జవాబుదారీతనం కోరుకుంటున్నామని, ఇందుకు సమన్వయం కోసం నోడల్ అధికారిని బ్యాంకర్లు రాత పూర్వకంగా జిల్లా యంత్రాంగానికి తెలియజుయాలన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ మధ్యవర్తిగా ఉండి సమన్వయ కర్తగా వ్యవహరించాలన్నారు.

పిఎం విశ్వ కర్మ యోజన కింద 2.733 మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చామని, వారిలో 661 మందికి రుణాలు మంజూరు చేసి, 508 యూనిట్స్‌కి రుణాలు అందించారన్నారు. జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత జిల్లా అని కౌలు రైతులకు రుణాలు మంజూరుపై దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి స్వల్ప కాల, టర్మ్, మౌలిక, అనుబంధ రంగాలకు రుణాల లక్ష్యంలో ఎస్-ఎల్‌బిసి నిర్ధారించిన 11,106కి గాను 10,217 మందికి మాత్రమే రుణాలు మంజూర య్యాయన్నారు. 1.09 లక్షల సిసిఆర్‌సి కార్డులు జారీ చెయ్యగా, వాటిలో 4,558 మందికి రూ.42 కోట్ల మేర మాత్రమే రుణాలు ఇచ్చారన్నారు. ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు, గ్రామ పరిశ్రమల కమిషన్, జిల్లా పరిశ్రమల కేంద్రంకి చెందిన 599 యూనిట్స్‌కి 319 మంజూరు చేసి 313 యూనిట్స్ రూ.13.04 కోట్ల తో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డుకి సంబంధించి 12,871 దరఖాస్తులు పంపగా 816 యూనిట్స్‌ను రూ.4.27 కోట్లతో గ్రౌండింగ్ చేశారు. మిగిలిన యూనిట్స్ కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రౌండింగ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ డివి.ప్రసాద్, ఎస్‌బిఐ జోనల్ డిజిఎం ప్రమోద కుమార్‌మిశ్రా, ప్రాంతీయ హెడ్ శ్రీనివాస్‌రావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ ఎ.విశ్వేశ్వరరావు, ఇతర బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - రావులపాలెం

మండల పరిధి రావులపాలెం గౌతమి గోదావరి బ్రిడ్జి కింద గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు మంగళవారం పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి.. గౌతమి గోదావరి బ్రిడ్జి కింద మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానిక విఆర్ఒ సమాచారంతో పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలు 5 అడుగులు4 అంగుళాలు, పొడవు జుట్టు, నీలిరంగు చీర, నీలిరంగు జాకెట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహం బంధువులు గుర్తుపట్టేందుకు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు వివరాలు తెలిసినవారు సిఐ 9440796567, ఎస్ఐ 8712689529 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - గొల్లప్రోలు, పిఠాపురం

అక్రమంగా రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం మండలంలోని దుర్గాడ గ్రామంలో అక్రమంగా రవాణా చేస్తున్న వాహనంతోపాటు, 2,550 కేజీల పిడిఎస్ బియ్యాన్ని సిఐ జి.శ్రీనివాస్, ఎస్ఐ ఎన్.రామకృష్ణ, పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ స్వాధీనం చేసుకున్నారు. దుర్గాడ గ్రామానికి చెందిన కర్రి కృష్ణను అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేశారు.అలాగే పిఠాపురం మండలం ఎస్.కె పాలెం గ్రామంలో కె సూరిబాబు నివాసంలో నిల్వ చేసిన 1.6 టన్నులు పిడిఎస్ బియ్యంతోపాటు, బి పత్తిపాడు గ్రామంలో రైస్ మిల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో గ్రామానికి చెందిన వి.రాజుశివశంకర్, వి.చిన్నబాబ్జిలకు చెందిన 14.4 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యంతోపాటు, లారీ, బొలెరో వాహనాన్ని సీజ్ చేసి, నలుగురిని అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గుణశేఖర్ తెలిపారు.

కోడి పందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని పెనుమళ్ళలో నిర్వహిస్తున్న కోడిపందాలపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్ మీడియాకు వివరించారు. పోలీసులకు అందిన సమాచారంతో మండలంలోని పెనుమళ్ళలో నిర్వహిస్తున్న కోడి పందాలుపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.3,500 నగదు, 2 కోళ్ల రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు.

పోస్టుల భర్తీ కోసం ఎల్ఐసి ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా క్లాస్ 3, 4 ఉద్యోగులు మంగళవారం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, రాజమండ్రి డివిజన్ ప్రధాన కార్యదర్శి యమ్. కోదండరామ్ మాట్లాడుతూ 2020లో క్లాస్-3 , 4వ తరగతి ఉద్యోగుల నియామక భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌లో భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న 2,700 పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఎల్ఐసి సంస్థలో దేశవ్యాప్తంగా క్లాస్ 3 మరియు క్లాస్ 4 ఉద్యోగులలో 80 శాతం పైన సభ్యత్వంతో ప్రథమ స్థానంలో ఉన్న ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు వెంటనే గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో 2017లో 57,441 క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగులు ఉండగా ప్రస్తుతం 42,632 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. వెంటనే ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. భారత దేశం అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్ కన్వెన్షన్‌లో సంతకం చేసిందని, ఆ కన్వెన్షన్ లోని సెక్షన్ 87, 98 ప్రకారం చట్టబద్ధంగా మేజర్ యూనియన్‌కి ఇవ్వాల్సిన గుర్తింపు ఇవ్వడం లేదని, ఈ గుర్తింపు ప్రక్రియ కూడా వెంటనే చేపట్టాలని కోదండరామ్ డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లపై ఈ నెల 20న భోజన విరామ సమయానికి గంట ముందు సెమ్మె చేస్తామన్నారు. ఈ మేరకు అన్ని బ్రాంచ్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజనల్ అధ్యక్షులు మాథ్యూస్, నాయకులు సత్యదేవ, జి.శ్రీనివాసరావు, పిఎస్ఎన్.రాజు, ఈశ్వరరావు, బొక్కా శ్రీనివాసరావు, మహిళా కన్వీనర్ శిరీష, విజయదుర్గా, భువనేశ్వరి దేవి, రామలక్ష్మి, కవిత, సుజాత, ఇమ్రాన్, డి.శ్రీనివాస్, రామకృష్ణ, స్వామి, హేమా ప్రసాద్, భరణి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో సైబర్ నేరాల నుంచి రక్షణ

ప్రజాశక్తి - కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావు

కొద్దిపాటి అప్రమత్తతతో సైబర్ నేరాల నుంచి రక్షణ పొందవచ్చునని ఎన్ఐసి డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మాటిక్ ఆఫీసర్ సిహెచ్‌వివి ఎస్.సుబ్బారావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఇంటర్మెట్ సేఫ్ డే సందర్భంగా వివిధ శాఖల ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకీ పెరిగి పోతున్న సైబర్ నేరాలను ప్రజలందరూ ఇంటర్నెట్ వినియోగంలో కొద్ది పాటి అప్రమత్తత పాటించడం ద్వారా జాగ్రత్త పడవచ్చునని అన్నారు. భారత ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ టుగెదర్ ఫర్ బెటర్ ఇంటర్నెట్ అనే నినాదంతో ప్రజలందరూ ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో ప్రతీ ఏడాది ఫిబ్రవరి మాసం 2వ మంగళవారాన్ని ఇంటర్మెట్ సేఫ్ డే గా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం క్రింద ఇంటర్నెట్ వినియోగించే వారందరూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు చేపట్టాల్సిన చర్యల పై దేశవ్యాప్తంగా ప్రజలందరికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. సైబర్ క్రైమ్ విభాగం ప్రతినిధి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ చాలా వరకు నేరాలు అప్రకమత్తం లేకపోవడం వలనే జరుగుతున్నా యన్నారు. ఇంటర్నెట్ కు కనెక్ట్ అయితే మనల్ని మనకు తెలియకుండా మూడవ వ్యక్తి మనల్ని గమనిస్తున్నదని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

15 బారికేడ్ల అందజేత

ప్రజాశక్తి - పిఠాపురం

బార్‌కేడ్లను అందిస్తున్న కాశీవిశ్వనాథం

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ తయారు చేసిన బార్‌కేడ్లను సిఐ జి.శ్రీనివాస్‌కు స్థానిక కార్తికేయ హాస్పిటల్స్ వైద్యులు మొగలి కాశీవిశ్వనాథం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలన్నారు. బార్‌కేడ్లను అందజేసిన వైద్యులు కాశీ విశ్వనాథంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మణికుమార్, జాన్‌భాషా, ఆసుపత్రి సిబ్బంది తేజ, వెంకటేష్ పాల్గొన్నారు.

స్టెమి ఇంజక్షన్‌తో గుండెకు భరోసా

ప్రజాశక్తి - రౌతులపూడి

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ పావని

గుండెపోటు వచ్చిన సమయంలో ప్రాణ భయం లేకుండా స్టెమి ఇంజక్షన్‌తో గుండెకు భరోసా ఇస్తుందని డాక్టర్ పావని అన్నారు. మంగళవారం స్టెమి ఇంజక్షన్ ఉపయోగంపై సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.44 వేలు విలువ చేసే స్టెమి ఇంజక్షన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గుండెపోటు సమయంలో రోగులను సకాలంలో సిహెచ్‌సికి తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - సామర్లకోట

వైద్య పరీక్షలకు హాజరైన గర్భిణులు

పిఎం సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ప్లీడర్ గారి తోట, గాంధీ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి కెవి సుబ్బరాజు పాల్గొన్నారు రెండు సెంటర్లలో 44 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి కెవిపి రమ్యప్రభ, పి రామాశ్రీదుర్గ వైద్య పరీక్షలు జరిపి మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డిపిహెచ్ఎన్ఒ టి.నీలవేణి, కె.నరేష్, డిపిసిలు పాల్గొని డీప్ ఫ్రీజర్, ఐఎల్ఆర్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎండి.సత్తార్ బీబి, ఎఎన్ఎంలు, ఆశలు, సిబ్బంది పాల్గొన్నారు.

మరిడమ్మకు నూతన గరగల సమర్పణ

ప్రజాశక్తి - పెద్దాపురం

గరగలను తీసుకొస్తున్న నర్వాహకులు

స్థానిక పాసీల వారి వీధికి చెందిన పైల చిన్నబ్బాయి అండ్ సన్స్ శ్రీనివాస చికెన్ సెంటర్ కుటుంబీకులు మంగళవారం గరగల సంబరం నిర్వహించి అమ్మవారికి నూతన గరగలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి, ఆసాధులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకుకూరలతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆకుకూరలతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని, గర్భిణులు, బాలింతలు రోజువారీ ఆహారంగా తప్పకుండా ఆకుకూర ఉండేలా చూసుకోవాలని ఉండ్రాజవరం బౌద్ధ ధమ్మ పీఠం పీఠాధిపతి భంతే అనాలయో అన్నారు. మంగళవారం బౌద్ధ ధమ్మ పీఠం ఆవరణలో గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీలు పండించిన ఆకుకూరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ శ్రీలక్ష్మి మాట్లాడుతూ పోషణ వాటిక కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలు స్వయంగా ఆకుకూరలు పండించుకునేందుకు 10 సెంట్ల స్థలం కేటాయించామన్నారు. దీనికి సహకరించిన అనాలయోకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠం సభ్యులు కళారావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, సరస్వతి, అంగన్‌వాడీ టీచర్లు జానకి, కనకదుర్గ, కమలకుమారి, ఉష, స్వర్ణలత, సత్య కుమారి, హెల్పర్లు పాల్గొన్నారు.

ఈ- పంట నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రభుత్వాలు అందించే పథకాల కోసం రైతులు తప్పని సరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి ఎం.విశ్వాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సొంత భూమి కలిగిన రైతులు ఈ- పంట కోసం ఈ-కెవైసి, అగ్రి స్టాక్ రైతు రిజిస్ట్రేషన్‌కు ఈనెల 15 చివరి తేదీగా నిర్ణయించారన్నారు. మండలంలో 12,500 ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా ఇప్పటివరకు 11,285 ఎకరాలు మాత్రమే నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన రైతులు కూడా వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు తరహాలో ప్రభుత్వం 11 అంకెలతో కూడిన ఫార్మర్ ఐడి కార్డులు జారీ చేస్తారని, ఇకపై రైతులకు చెందిన అన్ని వివరాలు ఆ కార్డు ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ రిజిస్ట్రేషన్ కోసం రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, ఆధార్ కార్డు కు లింక్ అయిన ఫోన్ నెంబర్ వెంట తీసుకొని రావాలన్నారు.

గుర్తింపు సంఖ్యతో సేవలు సులభతరం

ప్రజాశక్తి - కడియం

సాగు భూమి ఉన్న ప్రతి రైతుకూ విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించడం ద్వారా వ్యవసాయ సేవలు సులభతరమవుతాయని మండల వ్యవసాయాధికారి కె.ద్వారకాదేవి తెలిపారు. రిజిస్ట్రీ పోర్టల్లో వివరాలు నమోదు చేసిన తర్వాత భూమిగల ప్రతి రైతుకూ ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారన్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ నెంబర్ ఎంత ముఖ్యమో ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య అంతే అవసరమని తెలిపారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు, ఇతర సబ్సిడీలు, పలుసేవలు రైతులు పొందొచ్చన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై సూక్ష్మ సేద్య పథకాలు, పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీలుంటుందన్నారు. ఆధార్ నంబరు, ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నంబరు, భూమి రికార్డు (పట్టాదారు పాస్బుక్) జిరాక్స్ తీసుకొని గ్రామ రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు.

ప్రాక్టికల్ పరీక్షకు 6,252 మంది హాజరు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

తూర్పుగోదావరి జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్స్‌లో భాగంగా మంగళవారం నిర్వహించిన పరీక్షకు 6,252 మంది హాజరయ్యారని ఇంటర్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం నిర్వహించిన జనరల్ విభాగంలో 3,326 మందికి 3,285 మంది హాజరయ్యారని, 41 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం 2,991 మందికి 2,967 మంది హాజరయ్యారని,24 మంది గైర్హాజరయ్యారన్నారు. ఒకేషనల్ విభాగంలో ఉదయం 755 మందికి 679, మధ్యాహ్నం 595 మందికి 577 హాజరయ్యారన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఈ సందర్భంగా తెలిపారు.

ఎంఎల్‌సి ఎన్నికను తేలికగా తీసుకోవద్దు

ప్రజాశక్తి- కడియం

ఎంఎల్‌సి ఎన్నికను తేలికగా తీసుకోవద్దని, కూటమి బలపర్చిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించేందుకు కృషి చేయాలని టిడిపి వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్ అన్నారు. ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం కడియంలో కూటమి నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పులివెందుల ఎంఎల్‌సి భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి, పరిశీలకులు ఎం.తేజోవతి, డొక్కా నాథ్‌బాబు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.

ప్రధాన రహదారి నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక సిహెచ్‌సికి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప కృషితో ఈ రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు అయ్యాయి. సిహెచ్‌సి నుంచి పోలీస్ స్టేషన్, వారపు సంత రహదారుల జంక్షన్ వరకు రోడ్డు నిర్మాణం జరగనుంది. రోడ్డు పనులను టిడిపి నాయకులు బలుసు వాసు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, ఇంజుమల్ల బాలకృష్ణ పర్యవేక్షించారు. రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎంఎల్ఎ చినరాజప్పకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన బాస్కెట్ బాల్ పోటీలు

-విజేతలుగా తూర్పుగోదావరి బాల, బాలికల జట్లు

ప్రజాశక్తి - పిఠాపురం

ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన తూర్పుగోదావరి బాల, బాలికల జట్లు

స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జరుగుతున్న 8వ రాష్ట్ర స్థాయి యూత్ బాల, బాలికల బాస్కెట్ బాల్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. సెమీ ఫైనల్స్‌లో 8 జట్లు పోటీపడగా బాల,బాలికల విభాగంలో ఉమ్మడి తూర్పుగోదావరి-కృష్ణా 4 జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఫైనల్ పోటీల్లో హోరాహోరీగా జట్లు తలపడ్డాయి. బాల, బాలికల విభాగంతో కలిపి ఓవరాల్ ఛాంపియన్‌గా తూర్పుగోదావరి జిల్లాల జట్లు నిలిచాయి. రెండో స్థానంలో కృష్ణా బాల, బాలికల జట్లు నిలిచాయి. బాలికల్లో మూడో స్థానంలో పశ్చిమగోదావరి జిల్లా సొంతం చేసుకోగా, బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా సొంతం చేసుకుంది. పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన తూర్పుగోదావరి జిల్లా బాల, బాలికల జట్లకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు చేతులమీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. భవిష్యత్తులో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చంగల్ నాయుడు, చక్రవర్తి, సీనియర్ బాస్కెట్ బాల్ ప్లేయర్ సత్యనారాయణ, అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యాలరావు, పిఠాపురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మొగిలి కాశీ విశ్వనాథ్, కూటమి నాయకులు బి.కృష్ణంరాజు, కె.సుందర్ కుమార్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి - కోటనందూరు, తాళ్లరేవు

కోటనందూరులో మాట్లాడుతున్న ఎఒ చంద్రశేఖర్

రైతులందరూ ఎపి ఫార్మర్ వైబ్‌సైట్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఎఒ కె.చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందుకోవాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.సుభాష్, వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు. తాళ్లరేవు మండలంలో పభుత్వ సంక్షేమ పథకాల లబ్ధికోసం ప్రతి రైతుకి యుఐడి సంఖ్య ఇవ్వనున్నట్లు వ్యవసాయ శాఖ ఎఒ ప్రశాంతి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ఆయా రైతు సేవా కేంద్రాల్లో భూమి కలిగిన రైతు ఫిబ్రవరి 28లోపు తమ పేర్లను నమోదు చేయించుకో వాలన్నారు. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలు సులభతరం అవుతాయని, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందని అన్నారు. రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చునని తెలిపారు.

ఆహారాన్ని అందిస్తున్న రాజేష్‌కుమార్

సంచార కుటుంబాలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం-వాలు తిమ్మాపురం రహదారిలోని టిడ్కో గృహ సముదాయం సమీపంలో నివాసముంటున్న సంచార కుటుంబాలకు అన్నపూర్ణ సహాయ నిధి వ్యవస్థాపకులు దేవత రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు, పేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. స్థానిక కస్పాపేటలో జరిగిన కార్యక్రమంలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను ఇనుమర్తి పవన్ అందజేశారని, వాటిని సంచార కుటుంబాల వారికి పంపిణీ చేసినట్లు తెలిపారు.

మంద కృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రజాశక్తి - సామర్లకోట



పద్మశ్రీ అవార్డు పొందిన మంద కృష్ణ చిత్రపటానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మంగళవారం స్థానిక పెన్షన్ లైన్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ ఆత్మగౌరవ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు వల్లూరు నాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేళంగి సత్తిబాబు, మల్లెల మహేష్, చెవ్వేటి సౌదామణి పాల్గొన్నారు.

తల్లి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

విద్యార్థునులకు చాపలు అందజేస్తున్న దుర్గారావు

తన తల్లి జ్ఞాపకార్థం స్థానిక మార్స్ కంప్యూటర్ అధినేత అడపా దుర్గారావు మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని బాలుర, బాలికల వసతి గృహాల విద్యార్థులకు చాపలు పంపిణీ చేశారు. లింగంపర్తిలో పేద కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నిత్యవసరాలు, కూరగాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్‌లు సిద్ధాంతపు నూకరాజు, పోతుబంది దేవతయ్య, కోరాడ రాజు, ఉడతల రమణారావు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ శ్రీలలిత

15 లోగా సర్వే పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వివిధ సర్వేలను ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఎంపిడిఒ డి.శ్రీలలిత ఆదేశించారు. మంగళవారం మండలంలోని రాయ భూపాలపట్నం, ఆర్.బి కొత్తూరు గ్రామ సచివాలయాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగుల పనితీరుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యలో నిలిచిపోయిన గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. సూక్ష్మ స్థూల పరిశ్రమల సర్వేతోపాటు, 0-6 సంవత్సరాల మధ్య వయసులైన బాలలకు ఆధార్ నమోదు, ఆధార్ ఉన్నవారికి ఆధార్ అప్లోడ్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రమణ, ఆయా పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

పుష్కరిణిలో పాత జలాలను తొలగిస్తున్న ప్రక్రియ

భీమేశ్వరాలయంలో శివరాత్రి ఏర్పాట్లు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక భీమేశ్వరాలయం వద్ద జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలకు సంబంధించి ఆలయ ప్రాంగాణాల్లో చలువ పందిళ్ల ఏర్పాటు, యాత్రికుల దర్శనాలకు క్యూ లైన్లు ఏర్పాటుతో పాటు ఆలయ పుష్కరిణిలో పాత జలాలను తొలగించి శుభ్రమైన నీటిని నింపే కార్యక్రమాలను ప్రారంభించారు. ఇంకా ఆలయం, పరిసర ప్రాంతంలో విద్యుత్ దీపాల ఏర్పాటు, గోదావరి కాలువ వద్ద జల్లు స్నానంఘట్టం వద్ద భద్రత ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి బళ్ళ నీలకంఠ పర్యవేక్షిస్తున్నారు.

10వ తరగతి పరీక్షలకు 8 కేంద్రాలు

ప్రజాశక్తి - సామర్లకోట

మార్చి 17 నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు మండలంలో 1500 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో 9 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా వాటిలో 1040 మంది, 16 ప్రయివేట్ పాఠశాలల్లో 460 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత, జడ్‌పి బాలికోన్నత, బచ్చు ఫౌండేషన్ ఉన్నత పాఠశాల, ప్రతిభ విద్యా నికేతన్, వేట్లపాలెం జడ్‌పిహెచ్ఎస్(ఎ, బి), నవర జడ్‌పిహెచ్ఎస్, వికె రాయపురం జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు రామచంద్రపురం

O.S.12/2017

Between

ములకల సత్యనారాయణ ...పిటిషనర్/వాది

And

ములకల బాపన్న @ బాపినీయుడు(డైడ్) & others ...డిపెండెంట్

6th డిపెండెంట్ వైట్ల అన్నపూర్ణ, W/o.వీర్రాజు, 53 years, House wife, పానికపల్లి విలేజ్, కె.గంగవరం మండలం, డా॥బి.ఆర్.వి.కోనసీమ జిల్లా

ప్రకటన

మీకు పై నెంబరు కేసులో పిటిషనర్/ప్లైన్‌టిఫ్ తరుపున కోర్టు వారి ఆర్డరుపై ఎన్ని పరియాయములు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు ఆర్డరు వేశారు. మీరు ది.18-02-2025 తేదీన కోర్టు వారి ఎదుట ఉదయం 10.30ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా లాయర్ ద్వారా గాని హాజరు కావలెను. లేని యడల శ్రీ కోర్టు వారు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
బి.హెచ్.పద్మనాభరాజు
సూరంపూడి గంగాధరం
అడ్వకేట్స్, రామచంద్రపురం
9877474986

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

I.A.No.91/2024 in O.S.No.444/2017

Between

Tanneru Raju ...**Petitioner /Plaintiff**

And

Smt.Madhu Chandan(Dadi)and Others ...**Respondents/Dependants**

4. Adapa Vijaya Venkat Banny, S/o. Ramakrishna, Hindu, aged 23 years Student, D.No.5-205, Sriramapuram H/o.Palacherla, Rajanagaram Mandal

5. Adapa Siva Narender,S/o. Ramakrishna, Hindu, aged 22 yearsStudent, D.No.5-205, Sriramapuram H/o. Palacherla, Rajanagaram Mandal

4,5,Respondents/Deffendants

పై నెంబరు పిటీషన్ 4,5, రెస్పాండెంట్స్ /డిఫెండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయు చున్నారు. కావున **ది.17-02-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
G.S.S.మురళీ మోహన్
G.V.రామలక్ష్మి
రాజమండ్రి 11-02-2025
అడ్వకేట్స్ రాజమండ్రి

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో

SOP No.01/2025

Between:-

1. ముంగర గోపాలం, s/o.పెద్దిలయ్య, వయస్సు, 59సం॥లు, D.No.3-73-2. తాడిమళ్ళ
2. ముంగరరామకృష్ణ , s/o.పెద్దిలయ్య, వయస్సు, 53సం॥లు, D.No.3-73.తాడిమళ్ళ
3. ముంగరనాగభూషణం, s/o.పెద్దిలయ్య, వయస్సు, 52సం॥లు, D.No.3-73-1A.తాడిమళ్ళ
4. ముంగర లక్ష్మి, W/o.(Late) వెంకటేశ్వర్లు,వయస్సు, 58సం॥లు, D.No.3-74-2,తాడిమళ్ళ
5. ముంగర గోపాలం, s/o.(Late) వెంకటేశ్వర్లు వయస్సు, 41సం॥లు, D.No.3-74-2.తాడిమళ్ళ
6. ముంగర సత్యన్నారాయణ , s/o. వెంకటేశ్వర్లు వయస్సు, 39సం॥లు, తాడిమళ్ళ ...పిటిషనర్స్

మరియు

ది.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిమళ్ళ బ్రాంచ్, తాడిమళ్ళ, నిడదవోలు మండలం. ...రెస్పాండెంట్

వాయిదా 27-02-2025

ఈ నెంబరు Sussession OP ని పిటిషనర్స్ తాడిమళ్ళ State Bank of India నందు ముంగర వీరయ్యగారు వేసిన 2 ఫిక్స్‌డ్ డిపాజిట్ సొమ్ము 1 నుంచి 6 పిటీషనర్స్ వారసులు తీసుకొనుటకు గాను తాడిమళ్ళ State Bank of India వారిపై వేసిన Sussession OP నందు ఎవరికైనా అభ్యంతరములు వున్నయెడల పై కోర్టు వారి ఎదుట **ది.27-02-2025** ఉదయం **గం॥10.30** ని॥లకు స్వయముగాగాని వకీలు ద్వారాగా గాని మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. అట్లు కాని పక్షమున పరోక్షమున తీర్మానించబడును.

M.S.S.Chakrapani
కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు,
ది.08-02-2025 సెల్.9347628845